:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (18.11.2020)

**01.** పల్లవి :

ఏమమ్మా నీ కెవ్వరీడు ఇందిరాదేవి ।
నీ మగనికి నీవు నిండు నిధానమవు ॥ ॥ ఏమమ్మా ॥

**02.** చరణం :

చూపులనే కురిసేవు సొరిది బంగారు పొడి ।
తీపుల నీపతి కది తీరని సొమ్ము ।
రూపుననే కులికేవు రుచుల రాజసమెల్ల ।
మోపులై యాతనికవె ముంగిటి సంపదలు ॥ ॥ ఏమమ్మా ॥

**03.** చరణం :

మోముననే మలిచేవు మోహనపు మెరుఁగులు ।
కావించు నీ విభునికి కాన దివ్వెలు ।
తామెర చేతుల నెత్తి దైవారేవు మహిమలు ।
ప్రేమపు మీయాతనికి ప(పె)ట్టెల ధనములు ॥ ॥ ఏమమ్మా ॥

**04.** చరణం :

పలుకులఁ జిలికేవు పైపైనే అమృతాలు ।
అలరి శ్రీ వేంకటేశు కవె మంత్రాలు ।
అలమేలు మంగవు నీ వాతనిఁ గూడితివిట్టె ।
చెలఁగి మీ యిద్దరికి సేసిన భాగ్యములు ॥ ॥ ఏమమ్మా ॥

- - -